ఐదవ భాగం

మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ

# నైజం

اخلاق مرزا

కూర్పు :

అల్లామా సనావుల్లాహ్ అమృత్‌సరీ (రహ్మాలై)

అనువాదం:

జబీరా అహ్మదీయా

ప్రకాశకులు :


మర్కజ్ దారుల్‌బిర్

అహ్మద్ నగర్, పెడన, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 08672 200003, 9912193013

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం

# మిర్జా గుణాలు

మంచి గుణాలు ప్రతి ఒక్కరికీ అవసరమే. ముఖ్యంగా ఒక సంస్కర్త కొరకు ఎంతో అవసరం. ప్రవక్తలు ప్రజలందరికీ మార్గదర్శకులుగా, ఆదర్శ ప్రాయులుగా ఉంటారు. అందుకే వారు అందరికన్నా ఉత్తమ గుణాలు కలిగి ఉండాలి. మనందరి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా తెలుపబడింది.

**"(ఓ ముహమ్మద్!) నీవు నైతికంగా అత్యున్నత స్థానంలో ఉన్నావు".** ***(సూరె ఖలమ్ : 04)***

మన రచనకు కథానాయకుడైన వ్యక్తి 'మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ' 'నేను రెండో 'ముహమ్మద్' ను' అని అన్నాడు. అదే గనక వాస్తవమైతే 'మిర్జా' కూడా ఉత్తమ గుణాలు, నడవడిక కలిగిఉండాల్సింది. కాని బాధాకరమైన విషయమేమిటంటే అతనీ విషయంలో ఎంతో దిగజారి ఉన్నాడు. దాని గురించి మనం కాకుండా అతడి నోటే ఆ వాస్తవాన్ని తెలుసుకుందాం!

ఉన్నతమైన నడవడిక గురించి తెలియపరిచే విషయంలో ప్రముఖుల ప్రమాణాలు భిన్నంగా ఉన్నాయి. కానీ ఖుర్ఆన్ పైన విశ్వాసం ఉన్నవారికి సరైన నడవడిక ఖుర్ఆన్ నేర్పించినదే.

**"(ఓ ప్రవక్తా !) నా దాసులతో, వారు తమ నోట అత్యంత మంచి మాటలనే పలకాలని చెప్పు. ఎందు కంటే షైతాన్ వారి మధ్య కలతలు రేపుతాడు. నిశ్చయంగా షైతాన్ మానవుని పాలిట బహిరంగ శత్రువు". (సూరె బనీ ఇస్రాయీల్: 53)**

ఉత్తమ నడవడిక గలవారు ఎలా వ్యవహరించాలో పై సూక్తిలో స్పష్టంగా విశదీకరించబడింది - మరైతే తనను దైవప్రవక్తగా ప్రకటించుకున్న మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ నడవడికను ఈ కొలమానం ప్రకారం చూద్దాం-

ఎవరయినా ఒకరిని ధర్మసమ్మతమైన సంతానం గానో, అక్రమ సంతానంగానో నిర్ధారించడానికి ఒక 'ప్రమాణం' ఉంది. ఆ వ్యక్తి ధర్మసమ్మతమైన లైంగిక సంబంధం వల్ల పుట్టి ఉంటే ధర్మసమ్మతమైన సంతా నంగా భావించబడతాడు. ఒకవేళ అతను అక్రమ సంబంధం వల్ల జన్మించి ఉంటే అక్రమ సంతానంగానే పరిగణించబడతాడు. కాని మన మిర్జా గారి కొలమానం మరో విధంగా ఉంది. ఆయన్ని ప్రవక్తగా అంగీకరించిన వారంతా ధర్మబద్ధమైన సంతానమే. ఆయన్ని ప్రవక్తగా అంగీకరించని వారంతా అక్రమ సంతానమే. ఆయన ఇలా అంటున్నాడు:

**"ప్రతి ముస్లిం నా సందేశాన్ని స్వీకరిస్తాడు., సత్యమైన దిగా అంగీకరిస్తాడు. కానీ వ్యభిచారిణుల సంతానం నన్ను విశ్వసించదు".**

*(ఆయినయే కమాలాత్: పేజి: 457)*

**గమనిక :** అంటే అతనిని విశ్వసించని వారి తల్లులు వ్యభిచారిణులని స్పష్టంగా అర్థమవుతుంది.

**ఒక ప్రశ్న:** ఉత్తమ నడవడిక సంగతిని అలా ఉంచితే దీనిపై ఒక ప్రశ్న అలోచనలోకి వచ్చింది. మిర్జా అనుసరణీయులు కాస్త ఆలోచించాలి.

ఒక వ్యక్తి చాలా కాలం నుండి 'మిర్జా'కు వ్యతిరేకిగా ఉన్నాడు. అంటే అతను మిర్జాకు వ్యతిరేకంగా ఉన్నంత కాలం వ్యభిచార సంతానం. కాని ఆ తరువాత అతను మిర్జా అనుయాయుల్లో కలిసి పోయాడు. అయితే

అతను అప్పుడు హలాల్ అయిపోతాడా? ఒకవేళ అతను ముందు నుంచే ధర్మ సంతానమే అయినా అతన్ను నిరాకరించినందుకు హరామ్ సంతానమై పోతాడా?

**2.** లూధియానాలో ఒక వ్యక్తి సాదుల్లాహ్ నవ ముస్లిం. ఆయన ఇస్లాం ధార్మిక విద్య పొందాలని తన ఇంట్లో వారందరితో గొడవపెట్టుకొని వచ్చేశాడు. విద్యను పొందాడు. ఆతను తన పూర్తి జీవితాన్ని ఇస్లాం ధర్మ ప్రచారంలో, ఏక దైవారాధన, సున్నత్ ప్రచారంలో గడిపాడు. కానీ ఆయన మిర్జా మాటలను నిరాకరించేవాడు. అందుకే 'మిర్జా' అతన్ని ఉద్దేశించి ఇలా వ్రాస్తున్నాడు :

"నీవు నన్ను బాధ పెట్టావు. ఓ వ్యభిచారి కుమారుడా.! నీవు అతి హీనమైన మరణం చెందకపోతే నేను అసత్యుడిని".

(తతిమ్మయె హఖీఖతుల్ వహీ పేజి: 15)

## 3. ఇంకా వినండి

క్రీ.శ. 1895లో ఒక క్రైస్తవ ఫాదర్ గురించి మిర్జా చెప్పిన భవిష్యవాణి ఉత్తుత్తిదేనని నిర్ధారణ అయినప్పుడు, మిర్జా వ్యతిరేకులు ఈ విషయాన్ని సహజంగానే ఎత్తి చూపారు. దానిపై మిర్జా గారు అసహనంతో అనరాని మాటలన్నారు - ఆయన ఏమన్నారో చూడండి:- "ఎవరయితే ఈ వ్యవహారంలో సిగ్గు బిడియాలను పాటించడో, మరెవరయితే నా తీర్పును న్యాయ దృష్టితో అవలోకనం చేయడో, ఎవరయితే నా పట్ల వ్యతిరేక వైఖరిని మానుకోడో, ఇంకా ఎవడైతే నా విజయాన్ని అంగీకరించడో - వాడు అక్రమ సంతానం అనిపించుకోవాలనుకుంటున్నాడని భావిం

చాలి.... వాడికే గనక సక్రమ సంతానం (ధర్మబద్ధమైన సంతానం) అనిపించుకోవాలని ఉంటే వాడి వైఖరి మరో విధంగా ఉంటుంది... వాడు దీనిని సముచిత మైన రీతిలో తిప్పి కొట్టేవాడు. అక్రమ సంతతికి చెందినవాడు సన్మార్గాన ఉండడు కదా! అదే వాడి ఆనవాలు (అన్వారుల్ ఇస్లాం: పేజి: 30)

**అహ్మదీ మిత్రులారా..!**

మిర్జా వ్యతిరేకులకు ఇలా కూడా అనే హక్కుంది.

ఓ మిర్జా అనుయాయులారా.! మీరు ధర్మసంతతి అవ్వాలంటే ఈ ఫోల్డర్‌ను చదవండి. మా దృష్టిలో ఇలా అక్రమ సంతానమని చెప్పే హక్కు ఎవరికీ లేదు.

**4.** మిర్జా తన శత్రువులపై ఇలా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు :

**"నన్ను వ్యతిరేకించిన వారు అడవి పందులు, వారి స్త్రీలు ఆడ కుక్కలకన్నా హీనమైనవారు".**

**5.** తనని వ్యతిరేకించిన ఇస్లాం ధార్మిక పండితు లందరినీ ఉద్దేశ్యించి ఇలా అంటున్నాడు:

**"కులహీనులైన ఓ మౌల్వీ వర్గీయులారా! యూద నైజం గల ఓ పండితులారా!"**

'మిర్జా'గారి స్పందన ఏదైనా వ్యతిరేకత లేక శత్రుత్వంపై కాదు అతను ఎటుతిరిగితే అటున్న వారిని పిచ్చ బూతులు తిట్టేవారు. మందలిస్తుండేవారు. ముస్లింలలో కొంత మంది ఇతర వ్యక్తుల్ని కోపంతో బూతులు తిడుతుంటారు. కానీ ఏ అజ్ఞాని కూడా ప్రవక్తల గురించి దుర్భాషలాడడు. దైవానుసారం నియమితులైన ప్రవక్తల గురించి చెడు వ్యాఖ్యలు చేయడం, దుర్భాషలాడటం ఒక్క మిర్జాకే చెల్లింది.

(అన్జామ్ ఆథమ్:21)

**6.** మిర్జా 'ఈసా'(అ) గురించి ఇలా దుర్భాష లాడాడు : "మసీహ్ ప్రవర్తన ఎలాంటిది : తినటం,

త్రాగటం, మద్యం మత్తులో ఉండడం, ఆరాధన పూజ ఏమీలేదు. సత్యాన్ని ప్రోత్సహించడంలాంటివి ఏమీ లేవు. నేనే ప్రభువునని మాత్రం చేప్పేవారు.

(మక్తూబాతె అహ్మదియ్య:23-24)

**7. ప్రవక్త 'ఈసా' (అ) గురించి ఇంకా ఇలా అన్నాడు:** "యూరప్ ప్రజలకు మద్యం ఎంతో నష్టాన్ని కలిగించింది. అలా ఎందుకు జరిగిందంటే ఆయన అంటే 'ఈసా అలైహిస్సలాం' మద్యం త్రాగేవారు. అనారోగ్య కారణంగానో లేక పాత అలవాటు వల్లనో.

(కష్తియె-నూహ్ : పేజి 65)

ఇక్కడ మేము ప్రత్యేకంగా ముస్లిం సోదరులకే కాదు ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాము. ఇదేమన్నా సత్ప్రవర్తన అనిపించుకుంటుందా? ఇలాంటి వ్యక్తి గురించి ఎవరైనా తనకు వ్యతిరేకంగా చెప్పబోయే మాటలకు జవాబు కూడా ఇవ్వలేడు, పైగా అలాంటి మాటలు మనకు చెప్పలేదు. ఆయన గురించి ఇలాంటి కఠినమైన పదాలు ఉపయోగించడం ఉత్తమ నడవడికేనా, సమ్మతమేనా? అంతే కాకుండా హా॥ ఈసాను మిర్జా నపుంసకుడు (కొజ్జా) అని కూడా నిందించాడు.

వాస్తవం ఏమిటంటే ఇంతటి దుర్భాషలకు లోనైన వాడు, ప్రవక్తల వ్యక్తిత్వాలను కించపరచే వాడు మంచి మనిషి కాలేడు. ఇతరులకు ఆదర్శమూర్తి అంతకన్నా కాలేడు. అలాంటప్పుడు ప్రవక్త ఎలా కాగలడు?

అల్లాహ్ మనకు సత్యాన్ని గ్రహించే భాగ్యాన్ని ప్రసాదించుగాక... ఆమీన్

మరిన్ని వివరాలకు సంప్రదించండి

**MARKAZ DARULBIR**

Ahmed Nagar, PEDANA - 521366

Krishna Dist. A.P. Ph : 08672 200003, 9912193013